27-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ హృదయంలో సంతోషపు భజంత్రీలు మ్రోగాలి ఎందుకంటే అనంతమైన తండ్రి మీకు అనంతమైన వారసత్వాన్ని ఇవ్వడానికి వచ్చారు"

ప్రశ్న:- మాయ మనుష్యులను ఏ భ్రమలో భ్రమింపజేసింది, దాని కారణంగా వారు స్వర్గంలోకి వెళ్ళేందుకు పురుషార్థం చేయలేకపోతారు?

జవాబు:- మాయ యొక్క ఈ చివరి ఆడంబరము ఏదైతే ఉందో, ఈ 100 సంవత్సరాలలో విమానాలు, విద్యుత్తు మొదలైనవి ఏవేవో వెలువడ్డాయి... ఈ ఆడంబరాన్ని చూస్తూ మనుష్యులు - స్వర్గమైతే ఇక్కడే ఉంది అని భావిస్తారు. ధనము ఉంది, మహాళ్ళు ఉన్నాయి, వాహనాలు ఉన్నాయి... అంతే, మాకైతే ఇక్కడే స్వర్గముంది. ఇది మాయా సుఖము, ఇది భ్రమింపజేస్తుంది. దీని కారణంగానే వారు స్వర్గంలోకి వెళ్ళేందుకు పురుషార్థం చేయరు.

పాట:- మాతా, ఓ మాతా...

ఓంశాంతి. ఎవరైతే ఒకప్పుడు ఉండి వెళ్ళారో వారి మహిమయే గానం చేయబడుతుందని పిల్లలకు ఇప్పుడు అర్థం చేయించడం జరిగింది. ఇది భారతవాసులకు తెలియదు. విద్వాంసులు, పండితులు మొదలైనవారికి కూడా ఇది తెలియదు. జగదాంబ అనగా జగత్తులోని మనుష్యులను రచించేవారు. ఎవరినైతే జగదాంబ అని అంటారో ఆమె ఇప్పుడు పిల్లల సమ్ముఖంలో కూర్చొని ఉన్నారని మీకు తెలుసు. భక్తి మార్గంలోనైతే నామమాత్రంగా మహిమ చేస్తూ వచ్చారు. పిల్లలైన మీకు ఇప్పుడు జ్ఞానం లభించింది అనగా జగదాంబ పరిచయము లభించింది. జగదాంబ పేరు మీద కూడా రకరకాల చిత్రాలను ఎన్నో తయారుచేసారు. వాస్తవానికి జగదాంబ ఒక్కరే ఉన్నారు, ఆమెనే కాళి అనండి, సరస్వతి అనండి, దుర్గ అనండి, ఇలా అనేక పేర్లు పెట్టడంతో మనుష్యులు తికమకపడ్డారు. కలకత్తా కాళి అని కూడా అంటారు. కానీ ఆమె రూపము ఆ విధంగానేమీ ఉండదు. తండ్రి అంటారు, ఇదంతా భక్తి మార్గపు సామాగ్రి. ఎప్పటి నుండైతే భక్తి మార్గం ప్రారంభమవుతుందో అప్పటి నుండి రావణ రాజ్యం కూడా ప్రారంభమవుతుంది. రావణుడు ఎవరు, రాముడు ఎవరు అనేది మనుష్యులకు తెలియదు, ఇది అనంతమైన కథ. రావణ రాజ్యం పూర్తవుతుందని, మళ్ళీ రామరాజ్యం ప్రారంభమవుతుందని పిల్లలైన మీకు ఇప్పుడు తెలుసు. రాముడు తప్పకుండా సుఖాన్ని ఇచ్చేవారిగా ఉంటారు, రావణుడు తప్పకుండా దుఃఖాన్ని ఇచ్చేవారిగా ఉంటారు. భారత్ లో రావణ రాజ్యం ఉంది కావున దీనిని శోకవాటిక అని అంటారు. తండ్రి అర్థం చేయించారు - మీరందరూ ఈ సమయంలో రావణ రాజ్యంలో ఉన్నారు. ముఖ్యమైనది భారత్ యొక్క విషయమే. రావణ రాజ్యంలో మీరు భ్రష్టాచారులుగా అయ్యారు. రాముడు అనగా అనంతమైన తండ్రి, సుఖాన్ని ఇచ్చేవారు. ఈ సమయంలో మనుష్యులందరూ అసురీ మతంపై ఉన్నారు. అంతేకానీ రావణుడు అంటే 10 తలల కలవారేమీ కాదు. ఇది పంచ వికారాలు మతము, దీనినే రావణ మతము అని అంటారు. శివబాబా మతము శ్రీమతము. ఇప్పుడు అసురీ సాంప్రదాయము ఉంది కదా. ఇది అనంతమైన విషయము. శ్రీమతము ద్వారా 21 జన్మలు సుఖాన్ని పొందుతారు. అసురీ మతము ద్వారా మీరు 63 జన్మలు దుఃఖాన్ని పొందారు.

ఈ రావణుడు అత్యంత పెద్ద శత్రువని, అతడిని కాలుస్తూ ఉంటారని మీకు తెలుసు. చివరికి రావణుడిని కాల్చడమనేది మేము ఎప్పటికి ఆపుచేస్తాము - అనేది అర్థం చేసుకోరు. ఈ రావణుడిని కాల్చడమనేది పరంపరగా కొనసాగుతూ వస్తోంది అని అంటారు. దిష్టిబొమ్మను తయారుచేసి కాలుస్తూ ఉంటారు. తప్పకుండా ఈ రావణుడే అందరికీ దుఃఖాన్ని ఇచ్చాడు, అందులోనూ ముఖ్యంగా భారత్ కు. కావున రావణుడు పెద్ద శత్రువు అయినట్లు కదా. కానీ ఈ అనంతమైన శత్రువు గురించి ఎవ్వరికీ తెలియదు. అనంతమైన తండ్రి వచ్చి అనంతమైన సుఖాన్ని ఇస్తారు. ఇటువంటి సహజమైన విషయము గురించి కూడా విద్వాంసులు, పండితులు మొదలైనవారికి తెలియదు. మనము అనంతమైన తండ్రి నుండి సుఖపు వారసత్వాన్ని తీసుకోవాలి అని పిల్లలైన మీకు తెలుసు. కానీ ఘడియ-ఘడియ మీరు తండ్రిని మర్చిపోతారు. భక్తి మార్గంలో మీరు - ఓ బాబా, దయ చూపించండి, నాపై కృప చూపించండి అని పిలుస్తూ వచ్చారు. నేను దయనైతే చూపిస్తూనే ఉంటాను. ఏయే భావనలతో దేవతలను పూజిస్తూ ఉంటారో దానికి అల్పకాలికమైన సుఖాన్ని తప్పకుండా ఇస్తాను. ఇంకెవ్వరూ సుఖాన్ని ఇవ్వలేరు. నేనే సుఖదాతను. భక్తి మార్గంలో కూడా ఇచ్చేవాడిని నేనే. గాడ్ ఫాదర్ ఇది ఇచ్చారు అని అంటారు. భగవంతుని గురించే ఇలా అంటారు. మరి ఈ ధనాన్ని ఫలానా సాధువు ఇచ్చారు అని

ఎందుకంటారు. సుఖాన్ని ఇచ్చేవారైతే ఒక్క తండ్రియే. ఓ భగవంతుడా, మా దుఃఖాలను దూరం చేయండి - అని పాడుతారు కూడా. మరి ఫలానా సాధువు మా దుఃఖాన్ని దూరం చేసారని, కొడుకును ఇచ్చారని అని ఎందుకంటారు. అతని కృప ద్వారానే సుఖము లభించింది అని భావిస్తారు. వ్యాపారంలో లాభం కలిగితే గురువు కృప వలన కలిగింది అని భావిస్తారు. అదే నష్టం కలిగితే గురువు అకృప వలన ఇలా జరిగింది అని అనరు. పాపం భక్తులు అర్థం చేసుకోకుండా ఏది తోస్తే అది చెప్తూ ఉంటారు. ఏదైతే వింటారో దానిని ఫాలో చేస్తూ ఉంటారు. ఇది కూడా డ్రామాయే.

ఇప్పుడు తండ్రి వచ్చి మిమ్మల్ని తమవారిగా చేసుకుంటారు. తండ్రిపై ప్రీతిని ఉంచడంలో కూడా మాయ ఎన్నో విఘ్నాలను కలిగిస్తుంది. ఒక్కసారిగా ముఖాన్ని తిప్పేస్తుంది. 21 జన్మల సుఖాన్ని ఇచ్చే తండ్రి నుండి పారిపోయేలా చేస్తుంది. భక్తి మార్గానికి మరియు జ్ఞాన మార్గానికి రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉందని తండ్రి అర్థం చేయిస్తారు. భక్తి చేస్తూ-చేస్తూ ఎప్పుడైతే నిరుపేదలుగా అయిపోతారో అప్పుడు మళ్ళీ తండ్రి వచ్చి జ్ఞానాన్ని ఇచ్చి 21 జన్మల కొరకు మిమ్మల్ని సుసంపన్నులుగా చేస్తారు. ఆ భక్తినైతే మీరు జన్మ-జన్మాంతరాలుగా చేస్తూ వచ్చారు, అల్పకాలికమైన సుఖము లభిస్తుంది. దుఃఖమైతే ఎంతో ఉంది కదా. తండ్రి అంటారు - మీరు పోగొట్టుకున్న రాజ్యమేదైతే ఉందో దానిని ఇచ్చేందుకు నేను వచ్చాను. ఇది అనంతమైన విషయము కదా. వేరే ఏ విషయమూ లేదు. ఈ లక్ష్మీ-నారాయణులు మొదలైనవారు నిర్వికారీ దేవతలుగా ఉండేవారు. వారి మహళ్ళలో ఎన్ని వజ్ర-వైఢూర్యాలు ఉంటాయి. మీరు ముున్ముందు ఎన్నో చూస్తారు. ఎంతగా సమీపంగా వస్తూ ఉంటారో, అంతగా స్వర్గపు దృశ్యాలను చూస్తూ ఉంటారు. ఎంత పెద్ద-పెద్ద దర్బారులు ఉంటాయి. కిటికీలపై బంగారము, వజ్ర-వైఢూర్యాలతో ఎంత చక్కటి అలంకరణ ఉంటుంది. ఇక ఇప్పుడు, ఈ రాత్రి పూర్తయ్యి పగలు ప్రారంభమవుతుంది. ఏ వైకుంఠాన్ని అయితే మీరు దివ్యదృష్టితో చూస్తారో దానిని ప్రత్యక్షంగా తప్పకుండా చూస్తారు. ఏ వినాశనాన్ని అయితే దివ్యదృష్టితో చూసారో దానిని మళ్ళీ ప్రత్యక్షంగా చూస్తారు. మీ లోపలైతే సంతోషపు భజంత్రీలు మ్రోగాలి. మనం అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఈ చిత్రాలేమీ ఏక్యురేట్ గా లేవు. వాటన్నింటినీ మీరు దివ్యదృష్టితో చూస్తారు. అక్కడకు వెళ్ళి రాసలీల మొదలైనవి చేస్తారు. ఎన్ని చిత్రాలు మొదలైనవి తయారుచేసేవారు. వేటినైతే దివ్యదృష్టితో తండ్రి చూపించారో అవన్నీ మళ్ళీ ప్రత్యక్షంగా తప్పకుండా జరుగుతాయి. ఈ ఛీ-ఛీ ప్రపంచం అంతమైపోతుందని మీకు తెలుసు. మీరు శ్రీమతంపై మీ స్వరాజ్యాన్ని తీసుకునే పురుషార్థంలో ఇక్కడ కూర్చున్నారు. ఆ భక్తి మార్గము ఎక్కడ, ఈ జ్ఞాన మార్గము ఎక్కడ. ఇక్కడ భారత్ పరిస్థితి ఎలా అయ్యిందో చూడండి - తినడానికి ఆహారం లేదు కానీ పెద్ద-పెద్ద ప్లాన్లు తయారుచేస్తున్నారు. ఇంకా కొద్ది సమయం మాత్రమే మిగిలి ఉంది. వారి ప్లాన్ ఎలా ఉందో మరియు మీ ప్లాన్ ఎలా ఉందో చూడండి! ఈ విషయాలు ఏ శాస్త్రాలలోనూ లేవు. రామాయణము మొదలైనవాటిలో ఎన్ని కథలు రాసారు, కానీ అలా ఏమీ లేదు. రావణుడిని మరి ప్రతి సంవత్సరము ఎందుకు కాలుస్తారు. రావణుడిని కాల్చేసినట్లయితే అతను అంతమైపోవాలి కదా. భక్తి మార్గపు సంపాదన ఎలా ఉంది మరియు జ్ఞాన మార్గపు సంపాదన ఎలా ఉంది! బాబా భండారాను పూర్తిగా నింపేస్తారు. అందులోనే శ్రమ ఉంది. పవిత్రంగా తప్పకుండా ఉండాల్సి ఉంటుంది. అమృతాన్ని వదిలి విషాన్ని ఎందుకు తీసుకోవాలి అని పాడుతారు కూడా. అమృత్ అన్న పేరుతో అమృత్సర్ లో ఒక సరస్సును తయారుచేసారు. సరస్సులో మునకలు వేస్తారు. మానస సరోవరము అనే పేరుతో కూడా ఒక సరస్సును తయారుచేసారు. మానస సరోవరము యొక్క అర్థాన్ని కూడా అర్థం చేసుకోరు. మానస సరోవరము అనగా జ్ఞానసాగరుడైన నిరాకార పరమపిత పరమాత్మ మనుష్య తనువులోకి వచ్చి ఈ జ్ఞానాన్ని వినిపిస్తారు. మనుష్యులు కథలు మొదలైనవి ఎన్ని కూర్చొని తయారుచేసారు. సర్వశాస్త్రమయి శిరోమణి గీత, అందులో శ్రీకృష్ణ వాచ అని వ్రాసేసారు. శ్రీకృష్ణుని గురించి కూడా ఎన్ని విషయాలు వ్రాసారు. సర్పము కాటేసిందని, స్త్రీలను ఎత్తుకుపోయారని... ఎన్ని అసత్యమైన కళంకాలను మోపారు. ఇప్పుడు మీరు అర్థం చేయించవచ్చు. శ్రీకృష్ణుని విషయమేమీ లేదు. బ్రహ్మ ద్వారా పరమపిత పరమాత్మ సర్వ వేదాలు, శాస్త్రాలు, గ్రంథాల యొక్క సారాన్ని కూర్చొని తెలియజేస్తారు. నంబరువన్ - శ్రీమత్ భగవత్ గీత. భారతవాసులు ధర్మశాస్త్రము ఒక్కటే ఉంది, దానిని ఖండితం చేసేటప్పటికి ఇక మిగిలిన పిల్లలైన వేద-శాస్త్రాలు మొదలైనవి ఏవైతే ఉన్నాయో అవన్నీ ఖండితమైపోయాయి.

తండ్రి ఎంత బాగా అర్థం చేయిస్తారు, అయినా కానీ నడుస్తూ-నడుస్తూ మాయ దెబ్బను తింటూ ఉంటారు, ధారణ చేయరు. ఇది యుద్ధ స్థలము. మీరు పిల్లలు, మీరు బ్రాహ్మణులుగా అయ్యారు. గీత మొదలైనవాటిలోనైతే ఇటువంటి విషయాలేవి వ్రాసి లేవు. బ్రహ్మ యొక్క ముఖవంశావళి ఉన్నారు, బ్రహ్మ ద్వారా యజ్ఞము రచింపబడింది. రుద్ర జ్ఞాన యజ్ఞమైతే తప్పకుండా ఉంది, మళ్ళీ యుద్ధ మైదానము ఎక్కడి నుండి వచ్చింది? రాజస్వ అశ్వమేధ యజ్ఞము అని అంటూ ఉంటారు కూడా. ఈ రథము ఏదైతే ఉందో, దీనిని మనము బలిహారము చేస్తాము. వారేమో దక్ష ప్రజాపతి

యజ్ఞాన్ని రచించి గుర్రాన్ని స్వాహా చేస్తారు. ఏమేమో వ్రాసేసారు. సత్యయుగంలో భారత్ స్వర్గంగా ఉండేది కావున తప్పకుండా అక్కడ చాలా కొద్దిమందే ఉంటారని మీకు తెలుసు. దేవీ-దేవతలు కొద్దిమందే ఉండేవారు. యమునా నదీ తీరములో తప్పకుండా రాజ్యం ఉంటుంది. కేవలం దేవీ-దేవతలే రాజ్యం చేస్తూ ఉంటారు. అక్కడైతే కాశ్మీర్, షిమ్లా మొదలైన ప్రదేశాలకు వెళ్ళేందుకు వేడి అనేది ఉండదు. తత్వాలు కూడా పూర్తిగా సతోప్రధానంగా అవుతాయి. ఇవి కూడా అర్థం చేసుకునేవారే అర్థం చేసుకుంటారు. సత్యయుగాన్ని స్వర్గము అని అంటారు, కలియుగాన్ని నరకము అని అంటారు. ద్వాపరాన్ని అంతగా నరకము అని అనరు. త్రేతాలో కూడా రెండు కళలు తగ్గిపోతాయి. అన్నింటికన్నా ఎక్కువ సుఖము స్వర్గములో ఉంటుంది. ఫలానావారు స్వర్గస్థులయ్యారు అని అంటారు. కానీ స్వర్గం యొక్క అర్థాన్ని అర్థం చేసుకోరు. స్వర్గస్థులయ్యారు అంటే తప్పకుండా నరకంలో ఉండేవారనే కదా. మనుష్యులు ప్రతి ఒక్కరూ నరకంలోనే ఉన్నారు. ఇప్పుడు తండ్రి మీకు అనంతమైన రాజ్యాన్ని ఇస్తారు. అక్కడైతే అన్నీ మీవిగానే ఉంటాయి. భూమి మీదే, ఆకాశము మీదే... మీరు స్థిరమైన, అఖండమైన, శాంతిమయమైన రాజ్యాన్ని పాలన చేస్తారు. దుఃఖము అన్న మాటే ఉండదు. కావున దాని కొరకు ఎంత పురుషార్థం చేయాలి. పిల్లల యొక్క స్థితులు ఎలా ఉన్నాయి. మన మమ్మా-బాబా చాలా బాగా పురుషార్థం చేస్తారని తెలుసు, మరి మనం కూడా పురుషార్థం చేసి వారసత్వాన్ని ఎందుకు తీసుకోకూడదు.

తండ్రి అంటారు - పిల్లలూ, అలసిపోకండి, శ్రీమతంపై నడుస్తూ ఉండండి. శ్రీమతాన్ని ఎప్పుడూ మర్చిపోకండి. ఇందులో ఎంతో అప్రమత్తత కావాలి. ఏమి చేసినా కానీ అడగండి - బాబా, మేము ఈ విషయంలో తికమకపడుతున్నాము, ఇలా చేయడం వలన మాకు పాపమేమీ అంటుకోదు కదా. బాబా ఎప్పుడూ ఎవరి నుండి తీసుకోరు. భక్తి మార్గంలో కూడా ఈశ్వరార్థము దానం చేసినప్పుడు రిటర్న్ లో మళ్ళీ తీసుకుంటారు. శివబాబా తీసుకుని ఏం చేసుకుంటారు, వారేమీ మహళ్ళు నిర్మించుకునేది లేదు. అంతా పిల్లల కోసమే చేస్తారు. ఇళ్ళు నిర్మించినా, అవి చివరి సమయంలో మీరు వచ్చి ఉండేందుకే. మీ స్మృతిచిహ్న మందిరము కూడా ఇక్కడే ఉంది. మీరు కూడా ఇక్కడే కూర్చున్నారు. సేవాధారీ పిల్లలెవరైతే ఉన్నారో వారు మున్ముందు ఎన్నో అద్భుతాలను చూస్తారు. ఇక్కడ కూర్చుని-కూర్చునే స్వర్గములో తిరుగుతూ ఉంటారు. తర్వాత అక్కడికి వెళ్ళి మహళ్ళను నిర్మిస్తారు. మహళ్ళను నిర్మించే కాంపిటీషన్ ఉంటుంది కదా. ఇప్పుడు ఈ 100 సంవత్సరాలలో ఎన్ని తయారుచేసారు. భారత్ ను స్వర్గములా చేసేసారు. కావున అక్కడ 100 సంవత్సరాలలో ఏమైనా ఎందుకు తయారవ్వవు అని భావిస్తారు. ఈ సైన్స్ అంతా మీకు అక్కడ ఉపయోగపడుతుంది. సైన్స్ సుఖము అక్కడే ఉంటుంది. ఇక్కడైతే దుఃఖముంది. సైన్స్ విషయంలో ఎంతగా కష్టపడుతూ ఉంటారు. వారు కేవలం గొప్పలు చెప్పుకుంటున్నారని, ఇక్కడున్నది అల్పకాలికమైన, క్షణభంగురమైన సుఖమని, ఇది మాయ యొక్క చివరి సమయంలోని ఆర్భాటమని పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఈ విమానాలు, రాకెట్లు మొదలైనవాటిలో ఇప్పుడు వెళ్తారు. ఇంతకుముందు ఈ సాధనాలేవీ ఉండేవి కావు. విద్యుత్తు మొదలైనవి కూడా ఉండేవి కావు. ఇదంతా మాయా సుఖము, ఇది మనుష్యులను భ్రమింపజేస్తుంది. ఇక ఇదే స్వర్గము అని మనుష్యులు భావిస్తారు. విమానాలు మొదలైనవి స్వర్గంలో ఉండేవి కదా, మరి ఇప్పుడు ఇది స్వర్గమే కదా అని అనుకుంటారు. స్వర్గము కొరకు ఇప్పుడు ఏర్పాట్లు జరుగుతున్నాయని అర్థం చేసుకోరు. ధనము ఉంది, మహళ్ళు ఉన్నాయి, ఇక మాకైతే ఇక్కడే స్వర్గముంది అని భావిస్తారు. అచ్ఛా, మీ భాగ్యంలో ఈ స్వర్గమే ఉంది, మేమైతే కష్టపడి సత్యాతి-సత్యమైన స్వర్గంలోకి వెళ్ళేది ఉంది అని మీరు అంటారు. దాని కొరకే మీరు పురుషార్థం చేస్తున్నారు. పురుషార్థంలో సోమరులుగా అవ్వకూడదు. గృహస్థ వ్యవహారంలో ఉంటూ పురుషార్థం చేయాలి. సేవ చేయాలి. స్వయం పవిత్రంగా అయి మీ మిత్ర-సంబంధీకులు మొదలైనవారిని కూడా యోగ్యులుగా తయారుచేయండి, మధురాతి-మధురమైన విషయాలను వినిపించండి. బాబా ఇద్దరు తండ్రుల పాయింటును చాలా బాగా అర్థం చేయించారు. ఆస్తి వారసత్వం తండ్రి నుండే లభిస్తుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పురుషార్థంలో ఎప్పుడూ అలసిపోకూడదు. చాలా అప్రమత్తతతో శ్రీమతంపై నడుస్తూ ఉండాలి. తికమకపడకూడదు.

2. ఎటువంటి పాప కర్మలు చేయకూడదు. సత్యాతి-సత్యమైన స్వర్గంలోకి వెళ్ళేందుకు పవిత్రంగా తయారయ్యే మరియు

తయారుచేసే సేవను చేయాలి.

వరదానము:- నిశ్చయబుద్ధి కలవారిగా అయి లౌకికమువారి పట్ల అలౌకిక భావనను ఉంచే డబుల్ సేవాధారీ, ట్రస్టీ భవ
ఎంతోమంది పిల్లలు సేవ చేస్తూ-చేస్తూ అలసిపోతారు, వీరు ఎప్పటికీ మారనే మారరు అని భావిస్తారు. ఇలా నిరుత్సాహులుగా అవ్వకండి. నిశ్చయబుద్ధి కలవారిగా అయి 'నా వాళ్ళు' అనే భావనతో కూడిన సంబంధం నుండి అతీతంగా అయి ముందుకు వెళ్తూ ఉండండి. కొంతమంది ఆత్మలకు భక్తి యొక్క లెక్క తీరడానికి కొంత సమయం పడుతుంది, అందుకే ఓర్పు వహించి సాక్షీ స్థితిలో స్థితులై శాంతి మరియు శక్తి యొక్క సహయోగాన్ని ఆత్మలకు అందిస్తూ ఉండండి. లౌకికమువారి పట్ల అలౌకిక భావనను ఉంచండి. డబుల్ సేవాధారులుగా, ట్రస్టీలుగా అవ్వండి.

స్లోగన్:- తమ శ్రేష్ఠ వృత్తితో వాయుమండలాన్ని శ్రేష్ఠంగా తయారుచేయడమే సత్యమైన సేవ.